

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## ఇంటర్‌బోర్డు, విద్యాశాఖల ఉన్నతాధికారులతో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటీ



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-విద్య** గురువారం విజయవాడలోని ఇంటర్‌బోర్డు కమిషనర్ సౌరబ్‌గౌర్, పాఠశాలల విద్యా యకమిషనర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్‌కుమార్ లను తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారి వారి కార్యాలయాల్లో కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ఈ ఎమ్మెల్సీ మాట్లాడుతు పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ ను రెగ్యులర్ చేయటంలో సబ్జెక్టుల వారీతా జోన్న వారీగా తీసుకున్నప్పుడు అనేక సమస్యలు ఎదురు అవుతున్నాయన్ని తెలపటం జరిగిందన్నారు. నాన్ శాంక్షన్ పోస్టుల్లో పరిచేస్తున్న లోక్చరర్స్ ను క్రమబద్ధీకరించటంలో సమస్యలు లేకుండా చూడాలని కోరారు. అలాగే కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్‌లో సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో అక్రమ మద్యం పట్టివేత



**దుత్తలూరు,జనవరి4,ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని నందిపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్‌లో బెల్ట్‌షాపు నిర్వహించి అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో దుత్తలూరుఎస్సై ఉమా శంకర్ తన సిబ్బందితో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకుని,అతని దగ్గర ఉన్న 12క్వార్టర్ బాటిళ్ల మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఉమాశంకర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బెల్ట్‌షాపులు నిర్వహించిన,కోడి పందాలు,పేకాట తదితర సంఘ వ్యతిరేక కార్యక్రమాలు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఫోటో తొలగింపుపై జేసీకి ఫిర్యాదు



**నెల్లూరు అర్బన్,జనవరి4,ప్రభాతవార్త** చెన్ను ఫోటో తొలగించిన అధికారులు,ఫోటో తొలగింపుపై ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న అగ్రహం వ్యక్తంచేశారు.తన అనుమతి లేకుండా తన కార్యాలయంలో తమ అరాధ్యదైవం దివంగత రాపూరు ఎంపీపీ చెన్ను బాలకృష్ణరెడ్డి ఫోటో ఎలా తొలగిస్తారు అంటూ జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్‌కు,జడ్పీ సీఈఓకు ఫిర్యాదు చేశారు.తాను దళిత కులానికి చెందిన దానిని అన్ని చిన్న చూపు చూస్తున్న అధికారులు,కొందరు నాయకులు అంటూ ఆవేదన చేశారు.గతంలో కూడా తన రెస్ట్‌రూమ్‌కి తాళం వేసి తనను అవమానించారంటే విపోయారు. ఎంపీపీ పాల్గొన్నారు.

## నారాయణను సత్కరించిన జనసేన,చిరంజీవియువత నాయకులు



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశంపార్టీ నాయకలు, మాజీ మంత్రి పొంగూరు నారాయణను జిల్లా చిరంజీవి యువత, జనసేన నాయకులు ఆయన నివాసంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు నారాయణను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్బంగా నారాయణ మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో గెలుపేక్ష్యంగా పనిచెయ్యాలన్నారు. ప్రజా ప్రభుత్వ స్థాపనతోనే ప్రజాల కష్టాలు తీరురాయన్నారు. ఇందుకోసం ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా కష్టపడాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతు జనసేన పార్టీ నగర ఇన్‌చార్జ్ వేములపాటి అజయ్ సూచనలతో, తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయ స్థానకోసం రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమోందించేందుకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడులు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజలు ఈ పాలనను చీదరించుకుంటున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడెప్పుడు గద్దె దించుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్‌లు మాట్లాడుతు నెల్లూరు నగరంలోని 28 డివిజన్స్‌లో ఉమ్మడి అభ్యర్థి గెలుపుకోసం క్యాంపెయినింగ్ చేసేందుకు సిద్దంగా ఉన్నామని, 3500 కోట్ల రూపాయలతో నెలూరు నగరాన్ని సుందరింగా తీర్ధి దిద్దిన నారాయణ తోకలిసి పనిచేస్తునందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు మారె ౨ట్ సురేష్, సీనియర్ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్‌గౌగౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, నాయకులు చిన్న రాజా, నరసింహ, మౌనేష్, షాజహాన్, కృష్ణవేణి, నాగరత్నం, రేణుక, హసీనా, భారతి తదితరులు పాల్గొన్నారు.

## అంధుల విద్యాప్రదాత లూయిస్ బ్రెయిలీ



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** ప్రపంచ వ్యాప్తంగా అంధుల విద్యా ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని కావలి డిఎస్పీ వెంకట రమణ కొనియాడారు. హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా ఆధ్వర్యంలో కావలి పట్టణ తుమ్మలపెంట రోడ్డు చేపల మార్కెట్ పక్కన వున్న భవిత పాఠశాలలో గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట రమణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పదంతో ముందుకు సాగాలన్నారు. దాత పెళ్ళూరి భవితను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మరింత మంది దివ్యాంగులకు సహాయం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు కాపర్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో గోవిందయ్య, వెంకట సుబ్బయ్య, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, సేవా సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా, సంస్థ సభ్యులు హజరత్తయ్య, డి.క్రాంతి,జాగర్లమూడి, సాయి, శివ, బికెనగర్ విశ్రాంత హెచ్‌యం అజిత్‌బాబు, మంగళగిరి వేణుగోపాల్, సాక్షం కావలి మండల అధ్యక్షురాలు నాగమణి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, విశ్వోదయ పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు రఘునాధరావు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలందరు ఐక్యంగా రాజ్యాధికారాన్ని సాధించాలి




**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలందరు ఐక్యంగా రాజ్యాధికారం చేపట్టేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లూకా వెంగళరావుయాదవ్ పిలుపునిచ్చారు. బిసిల రాజ్యాధికారం మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర గురువారం కావలికి చేరింది. కావలి జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలైనా సామాజిక న్యాయానికి తిలోదకాలు ఇచ్చారన్నారు. డబ్బు వున్న వారి దగ్గరే సామాజిక న్యాయం వుందని ఎద్దేవ చేశారు. ధనవంతులే దేశాన్ని పరిపాలించే రోజులన్నారు.నీతికి, అవినీతికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసి రాజకీయం చేస్తున్నారన్నారు.పేద ప్రజలకు సరైన న్యాయం జరగడం లేదన్నారు. ఎవరైతే పేదల పక్షాన నిలబడి న్యాయం చేస్తారో అటువంటి వారిని ఎన్నుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ రాష్ట్రంలో 60 శాతం బిసి జనాభా వుందన్నారు. బిసిలు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కకపోవడం బిసిల లోపమేనన్నారు. బిసి జనాభా దామేషా ప్రకారం 90 మంది ఎమ్మెల్యేలు వుండాలన్నారు. రానున్న ఎన్నికలలో జనాభా దామేషా ప్రకారం సీట్లు కేటాయించాలని ఈ బిసి రథ యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. చట్టసభలలో రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఈ బిసిల రథయాత్ర వంద నియోజకవర్గాలు పూర్తయిన తర్వాత ఈ నెల 26వ తేది తిరుపతిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సభలో బిసిల తీర్మానాల్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. బిసిలందరూ మార్పు కోసం చేపట్టే తిరుపతి బిసి బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఓటుకు నోటు పోవాలన్నారు. అప్పుడే మంచి రాజ్యాధికారంతో రాజ్యపాలన నడుస్తుందన్నారు. బిసిలు ప్రతి ఒక్కరు రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. ఈ సభలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రమణ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, తెలుగు యాదవ మహాసభ యూత్ అధ్యక్షులు చిమటా కిషోర్‌బాబు, బిసి సిద్దాంత కర్త ఎస్.ఎస్.యాదవ్, నెల్లూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కిషోర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వెంకట్రామరాజు, ఆవుల నరసింహారావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, మాజీ కౌన్సిలర్ పులి రజని, పులి చక్రపాణి, నాగాచారి, షేక్ చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రైసైకిల్ అందజేత



**నెల్లూరు అర్బన్, జనవరి4,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ 1వ డివిజన్ కోడూరుపాడు గ్రామానికి చెందిన చెన్నయ్య,రత్నం అనే వికలాంగులకు ట్రైసైకిల్ ఇవ్వడం జరిగింది.జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈవో బి.చిరంజీవి వికలాంగులకు ట్రై సైకిల్ ఇవ్వడం జరిగింది.

# పింఛన్ల పెంపు చారిత్రాత్మకం: మంత్రి కాకాణి



**తోటపల్లిగూడూరు, జనవరి 4, ప్రభాతవార్త** దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3వేలు పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం తోటపల్లిగూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో తోటపల్లిగూడూరు మండలానికి సంబంధించి నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్‌కానుక రూ.3వేలు పెంపు నూతన పింఛన్లు మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా రూ.3వేలు పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని, భారతదేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎవరి ప్రేమయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండు సార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు రూ.3వేల నుంచి రూ.10వేల వరకు అందిస్తూ ప్రతి నెల రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ.1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ.95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఒక సర్వేపల్లి నియోజవర్గంలోనే 40,732 మంది లబ్ధిదారులకు 12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తోటపల్లిగూడూరు మండలంలో 7712 మంది లబ్ధిదారులకు రూ.2.12 కోట్ల రూపాయలను ప్రతి నెల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా, ఆత్మగౌరవం కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, ప్రజలందరూ కూడా తమ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు.

అనంతరం వికలాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చర్మకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కిడ్నీ బాధితులకు నూతనంగా మంజూరైన పింఛన్లను రూ.3వేలు పెరిగిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ శేషమ్మ, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఎంపీడీఓ ప్రత్యూష, తహశీల్దార్ లావణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి డౌన్‌లోడ్ వేగవంతం చేయండి



**నెల్లూరు అర్బన్,జనవరి4,ప్రభాతవార్త** డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సేవల వ్యయపరిమితి రూ.25లక్షలకు పెంపుతోపాటు లబ్ధిదారులకు దక్కు చిలా పనిచేసేలా రూపొందించిన ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్‌కు సూచించారు.గురువారం మధ్యాహ్నం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,ఆరోగ్యం,వైద్యం,కుటుంబసక్షేమం,జగనన్న ఆరోగ్య సురక్ష,స్త్రీ,శిశు సంక్షేమం,అంగన్వాడీల పనితీరు,రీసర్వే 3వ దశ,ఇనామ్ అండ్ అసైన్డ్ భూములు,తదితర అంశాల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు,ఆదేశాలు ఇచ్చారు.వీడియో కాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత సేవలు వ్యయ పరిమితి రూ.25లక్షలకు పెంపుతో పాటు లబ్ధిదారులకు దిక్కు చిలా పనిచేసేలా రూపొందించిన ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమం వేగవంతం చేయాలని,అలాగే ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి,ఎక్కడికి వెళ్లాలి,ఎవరిని అడగాలి అనే ఇలాంటి సందేహాలన్నింటికి వివరంగా ప్రతి ఇంటిలోనూ వివరించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు సూచించారు.ఈ నెల 2వ తేదీ నుండి జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష2 విడత కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.రీసర్వే ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.జల్‌జీవన్ మిషన్ కింద చేపడుతున్న పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు.

# సీఎం మాట నిలబెట్టుకున్నారు



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి4,ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో స్థానిక 12వ డివిజన్లో 12/1 సచివాలయ పరిధిలో అల్లిపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో చెప్పిన విధంగా 3000రూ పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించమని ప్రజల మేలు చేశామని,కాబట్టి మాకు ఓటు అడిగే హక్కు ఉందని చెప్పారు. మా ఆరాధ్య నాయకుడు,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోన్‌రెడ్డి ఎన్నికల వేళ చెప్పిన విధంగా రెండు వేల రూపాయల పెన్షన్ దశల వారీగా చెప్పిన మాట ప్రకారం పెంచి నేడు మూడువేల పెన్షన్‌ని ప్రతి అవ్వా,తాతకు అందించే అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఆదాల ప్రభాకర్‌రెడ్డి మొదటి నుంచి సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేసారన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ రామ్మోహన్ యాదవ్, స్థానికనాయకులు ప్రసన్నకుమార్, శ్రీధర్‌రెడ్డి,మురళీరెడ్డి,బాలచంద్ర,బూత్ కన్వీనర్ విశ్వనాథ్,ఇమ్రాన్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి హౌసింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**ఉదయగిరి, జనవరి4, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని హౌసింగ్ కార్యాలయంలో జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జగనన్న ఇళ్లకు సంబంధించిన రికార్డులు పరిశీలించినట్లు తెలిపారు.గత కొన్ని రోజుల క్రితం ఉదయగిరి మండలం గంగిరెడ్డిపల్లె గ్రామంలో జగనన్న కాలనీలో అక్రమాలు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఆరోపణలు చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది.కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కార్యాలయంలోని రికార్డులను, సిమెంట్ నిల్వ ఉన్న గూడంను పరిశీలించారని తెలిపారు.తమ విచారణలో బయలుబడ్డ అంశాలను ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఈఈ భాస్కర్‌రావు,డిఈ చంద్రశేఖర్‌రావు పాల్గొనడం జరిగింది.

## పదో తరగతిలో 100శాతం ఫలితాల సాధనకు కృషి చేయండి



**నెల్లూరు టౌన్, జనవరి 4, ప్రభాతవార్త** ఈ విద్యా సంవత్సరం జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లాలోని బీసీ సంక్షేమ సహాయ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఆయన కార్యాలయంలో కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు, ఏబీసీ డబ్ల్యూఓలు తేజవతి, సుధాకర్, శ్రీదేవి, ప్రసూనలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. హాస్టల్ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండేటట్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న మెనూ సక్రమంగా అందే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో 624 మంది బీసీ హాస్టల్లో విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా హెచ్‌డబ్ల్యూఓలు పనిచేసేలా మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. పదో తరగతి ప్రత్యేక హాస్టల్లో ట్యూటర్లు లేనిచోట్ల స్థానిక ప్రధానోపాధ్యాయుల సహకారాంతో ఉపాధ్యాయులచే పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు సులభ బోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే జిల్లాలో ఎక్కడెక్కడ బీసీ సంక్షేమ వసతి గృహాలు మూతపడి ఉన్నాయో వాటి జాబితాను తయారు చేసి సత్వరమే తన కార్యాలయానికి చేర్పించాలని ఆదేశించారు. సీడ్‌పై తీసుకుంటున్న చర్యలను అధికారి అడిగి తెలుసుకున్నారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈనెల 8వ తేదీ నుంచి జిల్లాలో వారోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు ముందుగానే డ్రాయింగ్, డిబేట్, వ్యాసరచన, వకృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి తర్ఫీదు ఇచ్చి పోటీలకు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 8న మండల స్థాయిలో, 11వ తేదీ జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు బీసీ హాస్టల్లోని విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ నెల 11వ తేదీన జిల్లాలోని డీకే డబ్ల్యూ కళాశాలలో ఈ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.లక్ష, 75వేలు, రూ.50వేలు నగదు బహుమతిగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో వసతి గృహ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ నెల 8వ తేదీన జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించాలని ఆయన సూచించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 11వ తేదీ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు పరీక్షకు ఒక గంట ముందుగానే ఆధార్ కార్డులతో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని ఈ విషయాన్ని సంక్షేమ శాఖ అధికారులు హెచ్‌డబ్ల్యూఓలకు తెలిపి వారి ద్వారా విద్యార్థులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి




**బిట్రగుంట, జనవరి 4 ప్రభాతవార్త** దేశంలో ఏ రాష్ట్రంలో తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలం చెన్నారాయునిపాళెం గ్రామంలో వైఎస్ఆర్ పెన్షన్ పెంపు కానుక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా గురువారం పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి తన ఎన్నికల హామీలలో భాగంగా విడతల వారీగా వృద్దులకు, వితంతువులకు ప్రతి ఏడాది పెంచుతూ ఈ నెలలో 3 వేల రూపాయలు ఇవ్వడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 8వ తేది వరకు ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. చెన్నారా యునిపాళెం గ్రామంలో నవరత్నాల పథకాలలో భాగంగా లబ్దిదారులకు డిబిటి ద్వారా 20 కోట్ల రూపాయలు అర్హులైన వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. అనంతరం రీసర్వే పూర్తయిన రైతులకు శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ఆస్తి ధృవపత్రాల్ని ఆయన అందజేశారు. ఆడుదాం ఆంధ్రా ఇది అందరి ఆట క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని కూడా అందజేశారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని వివిధ పథకాల కింద గ్రామంలో లబ్దిపొందిన గృహాలకు వెళ్లి ఆయన వివరించారు. కావలి నియోజకవర్గంలో ఎన్నికలు వచ్చే సమయానికి కొత్త వ్యక్తులు మాయమాటలతో మిమ్మల్ని మభ్యపెట్టేందుకు విచ్చేస్తారని అటువంటి వ్యక్తులతో జాగ్రత్తగా వుండాలని ప్రజల్ని హెచ్చరించారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి స్వపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు అందరు శాయశక్తులా కృషి చేయాలని, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిందిగా మత్స్యకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, సిఆర్‌పాళెం సర్పంచ్ గిరి, మండల వైసిపి యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, వైసిపి సీనియర్ నేతలు టి.పెంచలయ్య, తుమ్మల రమణయ్యనాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు శ్రీను, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, పలువురు పార్టీ నేతలు, గ్రామ కాపులు పాల్గొన్నారు.

## మాటకు కట్టుబడ్డ సీఎంకు అండగా నిలుద్దాం



**సంగం జనవరి 4 ప్రభాతవార్త** దేశ చరిత్రలో ఏనాయకుడు చెప్పన విధంగా పాదయాత్రలో చెప్పిన ప్రతి హామిని ముఖ్యమంత్రి అయిన వెంటనే మాటపై కట్టుబడిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. తుంగాదయాకర్‌రెడ్డి కళ్యాణ మండపంలో పెంచిన పెన్షన్ల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందాలని వాలింటరీ వ్యవస్దను, సచివాలయ వ్యవస్దలను ఏర్పాటు చేశారని, పెన్షన్ దారుల ఇండ్లకి వేకోజామునే పెన్షన్లు ఇప్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు .దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చెప్పిన ప్రకారం విడతల వారిగా పెన్షన్ పెంచి 3 వేల రూపాయాలు అందజేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. కేవలం సంగం మండలంలోనే 85 కొత్త పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇలాంటి కార్యక్రమాలు చేయలేదని అన్నారు. ప్రతిపక్షాలు వాలింటరీ వ్యవస్థపై బురదజల్లు తున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలు విశ్వసించరని అన్నారు. రానున్న ఎన్నికలలో 175 స్దానాలకు 175 స్దానాలు గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మండల వైసిపినాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి, కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఎంపిడిఒగోపి, తహసిల్దారు నాగరాజు, సొసైటీ అధ్యక్షులు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, మానికల చందు, మండలంలోని పలు గ్రామాల వైసిపినాయకులు పాల్గోన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, జనవరి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం సిఆర్‌పాళెం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరు ముద్ద కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఆహార పదార్దాల నాణ్యతను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ భోజనం చేశారు. బాలబా లికలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం రాగి జావ, చిక్కిలు వంటివి కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వైసిపి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై అంగన్‌వాడీల నిరసన



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ కోవూరు లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన గురువారం 24వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకుడు వెంకమరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెల పరిష్కారానికి నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం వారి పోరాటాలను అణచి వేయాలని చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. గతంలో పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీనే అంగన్‌వాడీలు అడుగుతున్నారని, దానికి కూడా ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణ మ న్నారు. కేవలం చర్చల పేరుతో కాలయాపన చేయకుండా అంగన్‌వాడీల కోర్కెలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్, సుబ్బారావు, అంగన్‌వాడీ యూనియన్ నేతలు వై. సుజాతమ్మ, కె. విజయమ్మ, తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ పెన్షన్ కానుక ఉత్సవాల్లో పాల్గొన్న మేకపాటి



దుత్తలూరు, జనవరి4, ప్రభాతవార్త దుత్తలూరు మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ పెంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన అవ్వాతాతలకు, అక్కాచెల్లెమ్మ లకు, దివ్యాంగులకు వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ల ద్వారా పెన్షన్‌ను లబ్ధిదారుల ఇళ్లకు చేరవేస్తూ వారి జీవితాలకు భరోసాగా నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దశల వారీగా అర్హులైన అవ్వాతాతలకు, దివ్యాంగులకు, అక్కచెల్లెమ్మలకు పెన్షన్ అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యనమల సుబ్బమ్మ, మండల సీనియర్ నాయకులు లెక్కల పెద్ద మలాకొండారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్మికులను అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** ప్రైవేట్ కార్మికుల్ని, మున్సిపల్ ట్రాక్టర్‌ని మున్సిపల్ కార్మికులు అడ్డుకున్నారు. కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గురువారం మున్సిపల్ కార్మికులు రోడ్డు మీద బైఠాయించి మున్సిపల్ ట్రాక్టర్‌ని వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ ఫిర్యాదుతో పోలీసులు 29 మంది మున్సిపల్ కార్మికులపై బైండోవర్ కేసులు నమోదు చేసి విడుదల చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు, ఎఐటియుసి నాయకులు తురక శీనయ్య, బిడదల మహేష్, ఆదినారాయణ, గుంజి కిషోర్‌లు మాట్లాడారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా సమ్మె చేపట్టి నేటికి పదో రోజైందన్నారు. మా సమస్యలు పరిష్కరించకుండా సమ్మెను నీరుగార్చడం దుర్మార్గమన్నారు. తాము సమ్మె చేస్తుంటే పోటీ కార్మికులను తీసుకొచ్చి పారిశుధ్య పనులు చేయిస్తూ సమ్మెను భగ్నం చేస్తున్నారన్నారు. దీంతో తాము అడ్డుకోవడం జరిగిందన్నారు. పోటీ కార్మికులను అడ్డుకున్నందుకు పోలీసులు అక్రమంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ఇది పోలీస్ పాలనగా వుందే తప్ప ప్రభుత్వ పాలనకాదన్నారు. నాలుగున్నరేళ్లుగా మా సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూడటం దుర్మార్గ మన్నారు. ఇప్పటికైనా తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరికలు చేశారు.

## పసుపులేటి దాతృత్వంతో వీధి లైట్లు ఏర్పాటు



**బిట్రగుంట, జనవరి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలోని రామస్వామిపాళెం నుండి కోవూరుపల్లి వెళ్లే మార్గంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వీధి లైట్లు ఏర్పాటు చేశారు. తమ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ఈ మార్గంలో అంధకారం, విషక్రిముల నుంచి రక్షించేందుకు వీధి లైట్లు ఏర్పాటు చేయడం పట్ల ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌కు జైభీమ్ అంబేద్కర్ సేవా దళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అక్షింతల శోభాయాత్ర



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని రామాలయం ప్రాంతంలో ఆలయానికి వచ్చిన అయోధ్య అక్షింతలకు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో గంగవరం గ్రామంలో ఈ శోభాయాత్రను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు ఉన్నారు.

## జనవరి 5 లోగా అంగన్‌వాడీలు విధులకు హాజరు కావాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు గత 25 రోజులుగా తమ న్యాయమైన కోర్కెలకు నిరసన కార్యక్రమాలు చేపట్టడం విధితమే. ఈ మేరకు గురువారం ఐసీడీఎస్ , రెవెన్యూ, గ్రామ సచివాలయ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని అంగనవాడీ కేంద్రాల గోడలపై నోటీసులు అతి కించారు. బాలింతలు, గర్భవతులు, పసి పిల్లలు, పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడుతున్నారని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 5వ తేది లోగా విధులకు హాజరు కావాలని, లేని పక్షంలో ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో హెచ్చరికలు జారీ చేశారు.

## టీడీపీ, జనసేన కూటమిని గెలిపించండి




**నెల్లూరు జనవరి 4, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల కూటమిని తెలిపించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ ని యోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. గురువారం కార్పొరేషన్ పరిధిలో ఉన్న డీఈఓ కార్యాలయం నుండి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లక్షమందితో మాటామంతి, ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగిని పలకరిస్తూ రానున్న సార్వత్రిక 2024ఎన్నికల్లో తనను మరోసారి శాసనసభ్యుడిగా గెలిపించాలని ఆయన కోరాడు.

## జనసేన నేత నాదెండ్లను కలిసిన ప్రముఖ నృత్యదర్శకులు జానీ మాస్టర్



**నెల్లూరు, జనవరి4 ప్రభాతవార్త-విద్య** తన నృత్య పాట వంతో జాతీయస్థాయిలో జాతీయస్దాయిలో గుర్తింపు సాధించుకున్న నగరానికి చెందిన సినీ నృత్యదర్శకులు జానీ మాస్టార్ గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆపార్టీ పిఏసీ చైర్మన్ నా దెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్బంగా జానీ మాస్టర్ నాందెడ్లను శాలువాలు కప్పి అరుదైన పుష్పమెక్కలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌కోసం ప్రచారం చేసేందుకు సిద్దంగా ఉన్నానని, పవన్‌గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు. వారిరువురు మరికొన్ని రాజకీయ విషయాలపై చర్చించినట్టు సమాచారం.

## ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి



**ఉదయగిరి, జనవరి4, ప్రభాతవార్త** ఉదయగిరి పట్టణంలోని వైయస్సార్‌సీపీ నాయకులు ఎస్‌దాని గృహంలో ఏర్పాటు చేసిన మైనార్టీల సమావేశంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్సి ఎస్‌దాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ వైస్‌ప్రసిడెంట్‌గా సయ్యద్ హంజాహుస్సేన్‌ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ నియమించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన నియామకానికి కృషి చేసిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ముస్లిం మైనార్టీ సభ్యుల తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, వార్డు మెంబర్ ఉప్పుటూరి శ్రీను, జబ్బార్, సయ్యద్ హంజాహుస్సేన్‌ని ఘనంగా సన్మానించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయండి



**చేజర్ల జనవరి 4 ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను అధికారులు రాష్ట్ర ప్రజలకు చేరువ చేయాలని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా భారత్ వికసిత్ సంకల్పయాత్ర మంగళవారం మడపల్లి, తూర్పు కంభంపాడు గ్రామాలలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గోన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్రంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. రాష్టానికి పిఎంజివైఎస్ కింద 4 లక్షల పక్కాగృహాలు కేటాయించారని తెలిపారు. అలాగే నేషనల్ హైవేలు వేల కిలోమీటర్లు నియమించారని అలాగే 5 కిలోమీటర్ల మెట్రో లైన్లను నిర్మాంచారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్‌మాన్‌భారత్, ఆరోగ్య శ్రీ కార్డులను ప్రతి ఒక్కరికి అందించాలని తెలియజేశారు. అలాగే ఉజ్వల భవిష్యత్తు కింద మంజూరు అయిన గ్యాస్ కనక్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ షేక్ .ఖరిముల్లా, మెడికల్ ఆపీసర్ మొహతాబ్ ,జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాలం బుజ్జిరెడ్డి, మండల బిజెపి అద్యక్షులు బాస్కర్‌రెడ్డి, భద్రయ్య, కోటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వ ర్లునాయుడు, జగ్గారెడ్డి, మోహన్‌రెడ్డి అధిరాలు, బిజెపినాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.

## సీఐడీ డీఎస్పీ రాంబాబుని కలిసిన దాసరి



**నెల్లూరు క్రైమ్, జనవరి 4, ప్రభాతవార్త** నెల్లూరు సీఐడీ డీఎస్పీగా పనిచేస్తున్న వాకా రాంబాబుకు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ వచ్చిన సందర్బంగా పలువురు ప్రముఖులు గురువారం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా బీజేపీ సెక్రటరీ దాసరి ప్రసాద్ గౌడ్ గురువారం డీఎస్పీ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి డీఎస్పీగా కొనసాగుతూ నేడు ఏఎస్పీగా పదోన్నతి పొందాలని కొనియాడారు. పని చేసిన ప్రతి చోట ఇటు ప్రజల్లో అటు తన పైస్థాయి అధికారుల వద్ద కూడా మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. దేశంలోనే అతి కొద్ది మంది పోలీసులకు దక్కే అత్యున్నత పురస్కారం అయిన ఇండియన్ పోలీసు మెడల్ ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న ఘనత రాంబాబుకి దక్కిందన్నారు. ఆయన పనిచేసిన ప్రతి చోట తన కర్తవ్య బాధ్యతలకు న్యాయం చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు.

## జగనన్న వ్యవస్థలు దేశానికే ఆదర్శం



**అనుమసముద్రంపేట ,జనవరి4, ప్రభాతవార్త :** గురువారం మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పించను కానుక పెంపు ఉత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక పించను తీసుకోవాలంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో స్వయంగా చూసిన జగనన్న వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హతే ప్రామాణికంగా సచివాలయ, వాలంటీర్లు వ్యవస్థ ద్వారా కులమతాలకు అతీతంగా పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పించను కానుక 3వేల రూపాయలు అందజేస్తుండడంతో వారికి ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో పర్యటించినప్పుడు పెన్షన్లు వలన లబ్ధిపొందుతున్న వృద్ధులను, దివ్యాంగులను చూశానని సామాజిక పించను వారిని ఎలా ఆదు కుంటుందో తెలుసుకున్నానన్నారు. గత ప్రభుత్వం 25లక్షల సామాజిక పెన్షఫన్లు అందజేస్తుంటే ప్రస్తుతం 66లక్షలు అందిస్తున్నా మన్నారు. గతంలో ఒక నూతన పెన్షన్ మంజూరుకావాలంటే పచ్చ జ.369ఎండా పట్టుకొని తిరిగే వారినో వారు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను ప్రసన్నం చేసుకుంటే లభించేదన్నారు. ఈ పద్ధతిని పూర్తిగా మార్చి పేదవాడికి పెన్షన్ తమ హక్కులా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి నెలా 1వ తేదీ పెన్షన్ లబ్ధిదారులకు అందేలా చేశారని, నాలుగు సంవత్సరాల అనంతరం ఈ పరిస్థితిని చూసి ప్రతిపక్షపార్టీల నాయకులు వాలంటీర్ల వ్యవస్థపై ప్రజలందరికి ఎంతో సేవలు అందజేస్తుంద న్నారు. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారన్నారు. ఇలా ప్రజా మద్దతుతో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలు సమీస్తుండడంతో ఆరోపణలకు దిగుతుందన్నారు. జగనన్న తాను ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా అభివృద్ధి చేశారని అలాంటి జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ విస్తృతంగా ప్రచారం నిర్వహించి 175కు 175స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈకా ర్యక్రమంలో జడ్పీటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపిపి పద్మజారెడ్డి, సొసైటీ అధ్యక్షులు ప్రభా కర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భర్త , మండల మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాషా, ఎంపిడిఒ ఎం.భా స్కర్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాష, మాజీ సొసైటీ అధ్యక్షులు నర్సింహారెడ్డి ,కోటిరెడ్డి, మాజీ ఎంపి టిసి సభ్యులు షేక్‌షబ్బీర్‌బాషా, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

## 10వ రోజుకి చేరిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి4, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకి చేరుకుంది. నెల్లూరు నగరపాలక సంస్థలో రోజురోజుకి సమ్మె మరింత తీవ్రతరంగా మారుతుంది. 10వ రోజులో భాగంగా ఇంజనీరింగ్ సెక్షన్‌లోని వర్క్ ఇన్స్పెక్టర్స్ విధులు బహిష్కరించి వారు ఆందోళనలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని జగన్ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు సిటీ పరిధిలోని నవాబుపూట జలకన్య విగ్రహం సెంటర్ నుండి పప్పులవీధి మీదుగా బోసుబొమ్మఏబీఎం కాంపౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మదాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, భాగ్యమ్మలు మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సామాజిక సాధికారిక యాత్ర పేరుతో వైసీపీ ప్రచార యాత్ర నిర్వహిస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో రోజురోజుకి సమ్మె తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు అల్లాడిగోపాల్, పి.సూర్యనారాయణ, చెంగయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామాక్షమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుజాతమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు సునీల్, అశోక్, నాయకులు సుబ్బు, జయకుమార్, బాలు, కృష్ణ, ముని, మో హన్‌బా బు, షబ్బీర్, మరియన్న, మహేష్, వంశీ, వర్క్ ఇన్స్పెక్టర్స్ నాయకులు శివ, కిరణ్, రియాజ్, యూనియన్ సభ్యులు లోకేష్, వజ్రమ్మ, కొండమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.